
సాయంత్రంఅయిదు తరవాత ఓ ఫైలుని తీసుకుని ఆఫీసరుగారి ఛాంబరు కెళ్ళాడు అర్జునరావు. "స్వింగ్ డోర్ తెరిచేసరికే సాధారణంగా ఎవ రొచ్చినా చూస్తున్న ఫైలునుండి చూపును తప్పించి చూస్తా రాయన. కాని, లోన కొచ్చింది అర్జునరావు అవటాన కళ్ళతోపాటూ తలనూ పైకె త్తేశారు.

ఆ టైమ్‌లో అర్జునరావును ఆఫీసులో చూడ్డం ఆయన కదే తొలిసారి. అందుచేత వచ్చింది అర్జునరావేనా అన్న అనుమానం కలిగింది. చూస్తున్నది వాస్తవమా లేక కలా అన్న సంశయంలో పడిపోయారు, కొంత సేపు. ఒక వేళ టైమ్ నిజానికి నాలుగున్నరే అయినా, తను అయిదున్నరయినట్టు పొరబడ్డానేమో నని వాచీని పరిశీలనగా చూ "సి వప్పులో కాలేయలేదని అనుకున్నారు. మరుక్షణమే మరో అనుమానం కలిగింది- అర్జునరావు చేతివాచ్ ఆగిపోయిందో, లేక వెనుకబడిపోయిందోనని. మరెందుకని అదీ అడిగి చూశా

# గండ్రేటి పెంటయ్య



## వైణిక ప్రవీణ సుబ్బణ్ణ

"కుటిలా లక్ష్మీర్యత్ర ప్రభవతి న సరస్వతీ తత్ర
ప్రాయః శ్వశ్రూ స్నుషయోర్న దృశ్యతే సౌహృదం లోకే॥"

'వక్రమార్గంలో నడిచే లక్ష్మి ఉన్న చోట సరస్వతి ఉండజాలదు. సాధారణంగా అత్తా కోడళ్ళకు పొత్తు కుదరదు' అంటాడు సుభాషితకారుడు. కాని, ఆ సూక్తికి అపవాదంగా తరతరాలుగా సంగీత విద్యా విశారదులైన వారి వంశంలో జన్మించిన ఆగర్భ శ్రీమంతుడు వీణ సుబ్బణ్ణ.

మైసూరు మహారాజా చామరాజ ఒడెయర్‌గారి సంగీత విద్యా గురువు శ్రీసుబ్బణ్ణ. వీణ శేషణ్ణ, సుబ్బణ్ణ అతి సన్నిహితంగా ఉండేవారు. ఆ ఇద్దరు మిత్రుల ద్వంద్వ వీణ కచేరి సంగీర ప్రియుల కొక దివ్య సన్నివేశం. సుబ్బణ్ణ గాత్రం, శేషణ్ణ వీణానాదం విన్న శ్రోతలు ముగ్ధు లయ్యేవారు.

ఒకమారు శేషణ్ణగారిపట్ల మహారాజా కెందుకో కొంత వైమనస్యం ఏర్పడింది. శేషణ్ణగారు సామాన్య కుటుంబీకులు. ఋణబాధ లెక్కువయ్యాయి. ఈ విషయం గమనించిన సుబ్బణ్ణ శేషణ్ణ వద్దకు వెళ్ళి వారినుండి జంజూటిరాగం ఆదితాళంలో 'దిరనతన, ధీంతదిరన' అన్న తిల్లాన వ్రాయించారు. మహారాజాగారి వద్దకు వెళ్ళి 'మహారాజా! అపూర్వ వస్తువొకటి తీసుకు వచ్చాను. దాని వెల నాలుగు వేల రూపాయలు. తాము బహుమతిగా ఇస్తే దానిని తమ సన్నిధిలో నివేదిస్తాను' అన్నాడు. మీకు నచ్చితే అది గొప్పగానే ఉంటుంది. బహుమతి ఇస్తామన్నారు రాజాగారు. సుబ్బణ్ణ వెంటనే ఆ తిల్లాన గానం చేశారు. 'అద్భుతంగా ఉంది- దీని నెవరు రచించారు' అని ప్రశ్నించారు రాజా. 'ముందు బహుమతిప్పించండి- ఆ తరవాత నివేదిస్తా' అని పైకం పుచ్చుకున్న తరవాత - 'ఈ కృతికర్త శేషణ్ణగారు చాలా బాధల్లో ఉన్నారు. వారిని ప్రభువులు అనుగ్రహించాలి' అన్నారు. మహారాజా శేషణ్ణగారిని ఎప్పట్లాగే ఆదరించ సాగారు.

తిరుక్కొడిక్కావల్ కృష్ణయ్యర్‌కు ఫిడేలు కచేరీ జరప వలసిందిగా రాజాస్థానం నుండి ఆహ్వానం వెళ్ళింది. శ్రీ అయ్యర్ రైలు దిగి నేరుగా రాజమందిరానికి వెళ్ళారు. తాము వచ్చిన విషయం రాజాగారికి తెలుపమని అయ్యర్ కావలా దారులకు చెప్పారు. వారు తటపటాయిస్తూ అయ్యర్‌తో మాట్లాడుతూ ఉన్నారు. మందిరంలో ఉన్న రాజాగారు ఈ వాగ్వాదం విని పక్కనున్న సుబ్బణ్ణగారిని చూచి రమ్మని పంపారు. సుబ్బణ్ణగారు బయటికి వచ్చి కృష్ణయ్యర్ గారిని చూశారు. విషయం మహారాజాగారికి నివేదించి అయ్యర్‌గారిని తమ ఇంటికి తీసుకుని వెళ్ళారు. భోజనాల దగ్గర అయ్యర్‌గారు 'ఆ రోజు సాయంత్రమే రాజస్థానంలో తన కచ్చేరి ఏర్పాటు చేయించమనీ, కనీసం అయిదు వందల రూపాయల సంభావన ఇప్పిస్తానని వాగ్దానం చేస్తే కాని ఆపోశనం పట్టన'న్నారు. వ్యవహార జ్ఞానం లేని అయ్యర్‌గారి పట్టుదలకు కోపం వచ్చింది. అయినా నిగ్రహించుకొని, 'మీ అభీష్టం మేరకు ఏర్పాట్లు జరిపించగల'మన్నారు సుబ్బణ్ణగారు.

సుబ్బణ్ణగారు అయ్యర్ అభీష్టాన్ని రాజాగారికి నివేదించారు. ఆ సాయంత్రమే కచేరీ ఏర్పాటయింది. కృష్ణయ్యర్ వాయులీన వాద్య నైపుణ్యాన్ని మహారాజా శ్లాఘిస్తూ పళ్ళెంలో అయిదు వందల రూపాయలు, దుశ్శాలువలను అందజేస్తూ "అయ్యర్‌గారూ! తమ వాద్య విన్యాసం అత్యమోఘం. మీ వాద్య నైపుణికి అయిదు వేల రూపాయలిచ్చినా తక్కువే. కాని, మీ కోరిక మేరకు అయిదు వందలు మాత్రం తీసుకోండి" అన్నారు. ఖంగు తిన్న అయ్యర్ సుబ్బణ్ణగారితో ఇంటికి వెళ్ళారు. తనకు రావలసిన భారీ సంభావన తప్పిపోయిందని సుబ్బణ్ణగారితో చెప్పుకున్నారు. 'అయ్యా! విన్తరి ముందు కూర్చుని వాగ్దానం చెయ్యమనటం సబబేనా చెప్పండి' అన్నారు. మరో రెండు రోజులు తమ ఇంటనే ఉంచుకుని రాజమందిరంలో మరో కచేరీ ఏర్పాటు చేయించి వేయి రూపాయల నగదుతోపాటు వజ్రపుటుంగరాన్ని ఇప్పించటమేకాక, తాము స్వయంగా ఘనసన్మానం చేసి పంపారు.

మంచి మిత్రులుగా ఉండే సుబ్బణ్ణ- శేషణ్ణగార్ల మధ్య ఒక్కొక్కసారి మనస్తాపాలు కలిగేవి. సుబ్బణ్ణగారికి కొత్త చెప్పుల కారణంగా పాదంపై పుండు తీవ్రంగా పరిణమించింది. ఔషధోపచారాల వల్ల ఉపశయనం కలగలేదు. సుబ్బణ్ణ ఇక బతకటం కష్టసాధ్యం అనుకున్నారు. ప్రాణపక్షి ఎగిరిపోయే ముందు శేషణ్ణగారి వీణావాద్యం వినాలనిపించి ఇద్దరికీ ఆప్తులైన పుట్టణ్ణద్వారా కబురు చేశారు. ఆ మాట విన్నంతనే అశ్రువులు రాల్చారు శేషణ్ణగారు. వెంటనే పళ్ళు ఫలాలు వీణతోపాటు స్వయంగా సుబ్బణ్ణగారింటికి వెళ్ళి తాము తెచ్చిన పళ్ళను స్వయంగా తినిపించారు. సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభించి రాత్రి తొమ్మిది వరకు వీణ వాయిస్తూ ఒకమారు 'సుబ్బణ్ణా' అని మెల్లగా పిలిచారు. రెండు నెలలుగా నిద్ర ఎరగని సుబ్బణ్ణ నిద్ర పోవటం శుభసూచక మనుకున్న శేషణ్ణగారు. నిశ్శబ్దంగా ఇంటికి వెళ్ళిపోయారు. రాత్రి ఒంటి గంటకు పాదం పైని పుండు చితికి క్రమంగా సుబ్బణ్ణగారు కోలుకున్నారు. ఒక వారం తరవాత సుబ్బణ్ణగారు పళ్ళతోపాటు వేయి రూపాయలు పట్టు వస్త్రాలతో శేషణ్ణగారి ఇంటికి వెళ్ళి తమ కృతజ్ఞతను వెల్లడించారు. అమృత హృదయుల సమావేశ మది.

జానమద్ది హనుమచ్ఛాస్త్రి

---

రాయన. ఐదున్నరే అయింది.

మరి, ఐదు తర్వాత ఐదు నిమిషాలుకూడా ఆఫీసులో ఉండని అర్జునరావు ఐదున్నరయినా? ఆశ్చర్యంగదూ!

ముందుకు వంగి పన్లేసుకుంటు న్నాయన, కుర్చీలో వెనక్కి వాలిపోయారు. నోటి కొనన చిరుహాసం ఉదయించింది. పెదవులు రెండూ విడిపోయాయి. మూతి వంకర తిరిగింది. ముక్కు ఒక పక్కకు పోయింది. ఆయన నవ్వేది చిరునవ్వే అయితే చూసిన వాళ్ళు ఓర్చుకో గలరు గాని, అదే బిగ్గరగా నవ్వితే చూసి మర్చి పోవటం అదృష్టమే. లేకుంటే పీడ కలలతో జడుసుకు చస్తా రెవరయినా?

కళ్ళలో గర్వం తొంగి చూసిం దాయనకు.

అరించీ చతురస్రాకారపు ఫ్రెంచ్ మీసం మరో అరించీకి విస్తరించుకుపోయింది. పుంజాడు వెంట్రుకలున్న ఆ జేగురు రంగు పట్టుబుర్రపై, పైన తిరుగుతున్న పంకా నీడ పడి రంగులు మార్చింది.

కూర్చున్న కుర్చీ చేతిపై ఎడం చెయ్యి ముడుకుంచి గడ్డం కింద చెయ్యాన్చి అర్జునరావు ముందు ఓ పోజు పెట్టి చూశారు దొరగారు. 'మొత్తానికి దారి కొచ్చా వన్నమాట!' అనుకున్నారాయన తృప్తిగా.

'ఊ...ఎవడి కోసం రాడు దారికి? ఓ ఆఫీసుకి బాసుగా నీ మాట మీద ఆ పాటి గౌరవ ముండదా ఎవడికయినా? మాట వినని వాణ్ణి మామూలుగా వదిలి పెట్టవుగా? నువు బదిలీ చేయించగలవు. బుద్ధిగా ఉంటే అయిన బదిలీని బదలాయించగలవు. కావాలంటే కాన్సిల్ చేయించగలవు. వరసగా ఎక్స్‌ప్లనేష న్లడిగి డొక్క చీల్చేయ గలవు. లోన్ కాగితాన్ని గోల్ చేయగలవు. ఇ ల్లడిగితే వీల్లేదనగలవు. ప్రామోషనుకి ఎసరూ, కాన్ఫిడెన్షియల్ రిపోర్టుకి కన్నమూ పెట్టగలిగేది నువ్వే. ఇ. బి. కేసు ఉంచేసి ఇబ్బంది పెట్టగలవు. ఇంక్రిమెంట్లాపి ఇరకాటంలో పడేయగలవు. శెల విడిగితే చిరాకు చూపగలవు. ఆఫీసుకి ఐదు నిమిషాలు లేటయితే క్రాస్మార్క్ వేసి తగ్గ జీతాన్ని కత్తిరించేయగలవు. దెబ్బకు దెయ్యం జడుస్తుంది. పై పిలకలన్నీ నీ పిడికిలిలో ఉన్నంత కాలం అర్జునరావే కాదు; వా డబ్బయినా నీ మాటను సుబ్బరంగానే వింటాడు.' అంది ఆఫీసరుగారి మనసు.

దొరగారి కళ్ళు గర్వంతో మెరిశాయి.

'ఏంటది, అర్జునరావూ!' అడిగా రాయన కళ్ళతో.

"మంత్లీ ఔట్టర్న్ రిపోర్ట్, సర్!" అన్నాడు అర్జునరావు ఫైలుని టేబిలుపై నుంచుతూ.

"గుడ్. రేపు చెయ్యాల్సిన పన్ని ఈ రోజే అయిందనిపించావు. వర్కంతా అడ్వాన్సుగానే అయిపోతుంటే ప్రాణం హాయిగా ఉంటుందోయ్"

"నిజమే సార్."

"ఈ వేళ నాకు చాలా ఆనందంగా ఉంది సుమా!"

"ఆశించిందేదో అయి ఉంటుంది సార్."

"నేన్రోజూ పోరుతూనే ఉన్నా నువ్వీ రోజు కదిగ్రహించ గలిగావోయ్."

మాట్లాడలేదు అర్జునరావు.

"నువ్వు అప్లయి చేసిన లీవు ఇంక శాంక్షను చెయ్యాలోయ్."

"సంతోషం సార్."

"ఆపేసిన ఇంక్రిమెంటుని ఇమీడియట్‌గానే ఇచ్చేయాలి."

"మీ దయ సార్."

"నీ ఇ.బి. కేసునికూడా ఇక నుంచను లేవోయ్."

"కృతజ్ఞుణ్ణి సార్."

"నీకు నాల్గో నంబరు క్వార్టరిస్తే ఇరుకని పించదు గదూ!"

"ఫరవాలేదు సార్."

"ఇన్నాళ్ళూ నీకు లోనివ్వకూడదనే అనుకున్నాను. కాని, ఇవాళ ఇవ్వాలనిపిస్తున్న దోయ్."

"అది నా అదృష్టం సార్."

"నీ ట్రాన్స్‌ఫర్ ప్రపోజల్ వంపేశానోయ్. వెంటనే ఫోను బుక్ చేసి చెప్పాలి మరి డ్రాప్ చెయ్యమని."

"చాలా సంతోషం సర్."

"ఈ బ్లాకు పీరియడులో నువు నరెండరు లీవు తీసుకో లే దనుకుంటాను."

"ఫైలు పుటప్పయి ఉంది సార్."

"సరే వంపిస్తాలే."

"థాంక్యూ సర్."

అ"అవునట ఎల్.టి.సి.లో ఎక్కడి కెళతా నన్నావు?"

"ఇవ్వరేమోనని ఊరుకున్నాను సార్."

"అలాగా! అయితే రేపే అప్లయి చెయ్."

"అలాగే సార్."

"ఇంకేమున్నాయ్ అందుకోవడానికి?"

"చెప్పుకోవాలంటే చాలానే ఉన్నాయ్ సార్.'

"ఏమిటేమిటోయ్ అవి?"

" సెకిలు అడ్వాన్సు, స్కూటరు అడ్వాన్సు, అవి కొనుక్కోవడానికి పెర్మిషను, ఉన్న సెకిల్నీ స్కూటర్నీ అమ్ముకోవడానికి పెర్మిషను, ఫెస్టివల్ అడ్వాన్సు, టి.ఎ. బిల్సు, పెరిగిన పే, ఏరియరు హౌసుంటు, ఏరియరు మెడిసిను అలవెన్సు, ఏజన్సీ అలవెన్సు, ఇలా ఎన్నో ఉన్నాయ్ సార్. అదిగాక సీటు మార్పు ఏర్పాటు గురించి నా గోడు తమ ముందుంచాలని ఉంది. అవకాశం కలిసిరాక మానుకున్నాను."

"అలాగా! నా కర్థమయిందిలే. రేపు గుర్తు చెయ్యయితే."

"యస్సార్."

"ఉండిపోయిన వన్నీ ఇక ఉంచకుండా ఎందు కిచ్చేస్తున్నానో అర్థమయిందా అర్జునరావూ?"

బుర్ర గోక్కుంటూ నేల చూపులు చూశాడు అర్జునరావు.

"ఇప్పటికయినా నా మాట విన్నావు గనక. నేను ఆఫీసొదిలే వరకు అడుగు బయట పెట్టని నీ కొలీగులంతా అమాయకులేం కాదు. ఆఫీసు పది నుంచి ఐదు వరకే. కాదను కాని, ఐదయినా ఎండ కాస్తూనే ఉంటుంది. ఉక్క దంచుతునే ఉంటుంది. అంత పెందలాడే ఇంటికి పోయి చేసే దేముందోయ్? పిల్లలు అల్లరి చేస్తూ చంపుతారు. పెళ్ళాం ప్రశాంతంగా ఉండనీదు ప్రాణాన్ని గస్సు లొచ్చి పోతూ ఇల్లు గుల్ల చేస్తారు. అదే ఆఫీసులో కూచుంటే పనికి పనీ అవుతుంది. టైముకి టైమూ గడుస్తుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది కూడాను. సినిమా షికార్ల ఖర్చులు తప్పుతాయి. అందుకే ఆలస్యంగా ఆఫీసులో కూచుంటాను. నాతో పాటు మీరూ ఉంటేనే గదా వర్కను సర్దుపుతుంది. ఐదయితే అయిపు లేకుండా పోయే నువ్వు ఆరు దగ్గరయినా ఆఫీసు లోనే ఉన్నావంటే నా పాయింటుని నువ్ నోట్ చేసుకున్నా వన్నమాట. ఐయామ్ వెరీ హాపీ ఫర్ దిస్. అదీ సంగతి" అన్నారు ఆఫీసరుగారు. మరో మారు చిరునవ్వు నవ్వుతూ.

మౌనంగా ఫైలుని చూపిస్తూ నిలబడ్డాడు అర్జునరావు.

సంతకం చేసి ఫైలునిచ్చేశారాయన. థాంక్స్ చెప్పి బయట పడ్డాడు అర్జునరావు. వెనుదిరిగి వెళుతున్న అతణ్ణి చూసి మీసమ్మీద చెయ్యేసుకున్నారు దొరగారు. ఓ మొండి ఘటాన్ని ఓ దారికి తెచ్చా నన్న తృప్తితో.

పది నిమిషాల తరవాత చాంబరు నుండి హాల్లోకొచ్చిన ఆఫీసరుగారు, చేతిలో ఫోమ్ బేగ్‌తో పడుతున్న చినుకుల వంక చిరాగ్గా చూస్తూ, అసహనంగా వరండాలో తిరుగాడుతూ 'ఈ వెధవ్వాన ఐదుకే ఆరంభించాలా?' అంటూ సన్నగా సణుగుతున్న అర్జునరావుని చూసి స్టన్నయిపోయారు.


MCA-MCS-52-TEL




మైసూర్ కార్బాలిక సబ్బు

ప్రతి భావంతమైన ఆరోగ్య రక్షణ

మైసూర్ కార్బాలిక్ సబ్బు సంపూర్ణ
శారీరక పరిశుద్ధతకై, శ్రమ చర్యగల శుభ్రకారిణి.
సమృద్ధమైన నురగ, మీరు సంపూర్ణ స్వస్థత కలిగి
ఉండేలా, మురికిని రోగక్రిములనూ ఎదుర్కొంటుంది.

క్రియాశీలక ఆరోగ్యకరమైన స్నానపు సబ్బు

తయారు చేసినవారు: కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్. మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.